# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 309 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.02.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# విద్యార్థి నుండి ఉపకులపతి వరకు

## ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం అసమాన్య విజయయాత్ర..!

హైదరాబాద్ మార్చి 1 నివాస్ న్యూస్

సామాన్య విద్యార్థిగా ప్రారంభమైన ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం ప్రయాణం, అద్భుత విజయ కిరీటాన్ని అందుకున్న కథ! అదే కళాశాలలో విద్యార్థిగా అడుగుపెట్టి, అదే సంస్థలో అధ్యాపకుడిగా, విభాగాధిపతిగా, ప్రిన్సిపాల్‌గా, డీన్‌గా, చివరకు ఉపకులపతి (వై చాన్సలర్ ) స్థాయికి ఎదిగిన ఘనత సాధించిన అరుదైన వ్యక్తి. ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాదు, విద్యా ప్రపంచంలో మార్గదర్శకమైన చరిత్ర.

సామాన్య విద్యార్థి నుండి మహోన్నత శిఖరం వరకు

తన విద్యా ప్రస్థానాన్ని చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థిగా ప్రారంభించిన శంకర్ లింగం, అక్కడి నుంచే విద్యా విలువలు అలవర్చుకున్నారు. విద్యను ఆయుధంగా మలుచుకొని అధ్యాపకుడిగా, ఆ తర్వాత కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా సేవలందించారు. అదే ప్రస్థానం ప్రిన్సిపాల్, డీన్, తదుపరి ఉపకులపతి స్థాయికి ఎదిగేలా రూపుదిద్దుకుంది.

విద్యార్థులకు మార్గదర్శకుడు – యూనివర్సిటీకి శిలాదృఢ సౌధం


గౌరిశెట్టి శంకర్ లింగం ప్రత్యేకత ఏమిటంటే, ఆయన పాఠ్యాంశాల రూపకల్పన నుండి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం వరకు ప్రతీ అంశాన్ని సమగ్రంగా పరిశీలించటం. అధ్యాపకులను సమన్వయంతో ముందుకు నడిపిస్తూ, విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలుస్తూ, విజ్ఞాన స్రవంతిగా ప్రసరిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విశ్వాసంతో పనిచేసే మేధావి వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.

అధ్యాపక సంఘం ఐక్యత – విద్యార్థుల ఎదుగుదలపై అపార శ్రద్ధ

పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులకు సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించే విధంగా అనేక కార్యక్రమాలు రూపొందించడం, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడం, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా విద్యా విధానాలను అమలు చేయడం ఆయన ప్రత్యేకత. విద్యార్థుల మేలు కోసం అవిశ్రాంతంగా శ్రమించే నేతగా ఆయన పేరుగాంచారు.

తెలుగు విద్యా రంగంలో చిరస్థాయిగా నిలిచే మహోన్నత విజయగాథ!



CHAITANYA
(DEEMED TO BE UNIVERSITY)
(Approved u/s. 3 of UGC act. 1956 by MHRD, Govt. of India)

Proceedings of the Chancellor
Present: Dr. Ch. V. Purushotham Reddy

F. No.851/CDU/App. VC/2025, Date: 01-03-2025

Sub: Chaitanya (Deemed to be University) - Prof. G. Shankar Lingam -Appointment of Vice–Chancellor – Orders - Issued.
Ref: 1. Search- Cum-Selection Committee Report, dt.22-02-2025
2. University Grants Commission (Institutions Deemed to be Universities) Regulations, 2023.
3. UGC Regulations on Minimum Qualifications for Appointment Teachers and other Academic Staff in Universities and Other Measures for the Maintenance of Standards in Higher Education, 2018.

*****

ORDERS:

As per the provisions laid down under Sub Clause 1 of Clause B of Main Clause 23 of the UGC Regulations cited under the 2nd reference for the appointment of Vice-Chancellor and the Report of the Search- Cum-Selection Committee, the Chancellor is pleased to appoint Prof. G
Shankar Lingam as Vice-Chancellor of our Chaitanya (Deemed to be University) for 5 years from the date of joining the duty.

Prof G. Shankar Lingam will be paid a salary as per the UGC Regulations cited under the 2nd reference.

Further, he is requested to join the duty on or after the 5th of March 2025 and take over the charge from Prof. G. Damodar

Prof G. Shankar Lingam is requested to bestow all his efforts on the Academic growth and development of the University.

(Dr Ch. V. Purushotham Reddy)
Founder & Chancellor

Copy submitted to:
1. The Secretary, University Grants Commission New Delhi, for the favour of information
2. The Joint Secretary, University Grants Commission New Delhi, for the favour of Information.
3. The Registrar, Association of Indian Universities, for the favour of Information.

సామాన్య విద్యార్థిగా ఓ కళాశాలలో చేరి, ఆ కళాశాలకే ఉపకులపతిగా మారడం సామాన్యమైన విషయం కాదు. ఇది కేవలం ఓ వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, తెలుగు రాష్ట్రాల విద్యా వ్యవస్థలో ఓ చరిత్రాత్మక ఘట్టం. ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం ప్రయాణం, తరతరాలకు విద్యార్థులకు, అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చే విజ్ఞాన జ్యోతి.

విద్యాసాధారణ వ్యక్తిని అసాధారణంగా మార్చగల గొప్ప సాధనం!

ఆ సాధనాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యా రంగంలో చిరస్థాయిగా నిలిచిన ప్రొఫెసర్ గౌరిశెట్టి శంకర్ లింగం, తమ విజయాన్ని విద్యార్థులకు అంకితం చేస్తున్నారు. తెలుగు విద్యా రంగంలో ఇది ఒక మార్గదర్శక ఘట్టం!

# పవిత్ర జీవన దీప్తి.... రంజాన్ స్ఫూర్తి

## ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు,,,, హుజురాబాద్ నియోజకవర్గం హుజరాబాద్ నియోజకవర్గం ఈద్గా కబ్రిస్తాన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,, (ప్రత్యేక ఇంటర్వ్యూ),

హుజురాబాద్ నియోజకవర్గం నివాస్ న్యూస్ ఛానల్ ప్రతినిధి మార్చ్,01పద్నాలుగు వందల ఏళ్ళ కిందట... భయంకర రుగ్మతలతో జనం విలవిలాడారు. ముదిరిన రోగాలకు తోడు హింస దౌర్జన్యం అన్యాయం ఆక్రమాలు, మత్తుపానీయాలు అశ్లీలం అసభ్యత పెచ్చరిల్లాయి. అలాంటి పరిస్థితుల్లో రంజాన్ మాసంలోని ఓ శుభరాత్రి వేళ ఆకస్మాత్తుగా ఆశాకిరణం మెరిసింది. పాపాంధకారాన్ని పారదోలే పవిత్ర ఖురాన్ భూజనులకు అందింది. మానవాళి జీవితాన్ని సంస్కరించి మానవత్వాన్ని పరిమళింపచేసింది. అధ్యాత్మిక నైతిక ఆర్థిక. సామాజిక రుగ్మతల్ని నిర్మూలించి .. నీతి న్యాయస్థాపనకు, సమత, సౌభ్రాత్రంతో సమసమాజ స్థాపనకు ఖురాన్ తోడ్పడిందని ముస్లీం మత పెద్దలు చెప్పారు. ఇస్లాం ధర్మంలో ఈమాన్ (విశ్వాసం) నమాజ్,రోజా, జకాత్, హజ్ యాత్ర ముఖ్యమైనవి. వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయం. ఓ విధంగా చెప్పాలంటే ఈనెలంతా ముస్లీంలకు శిక్షణ కాలం వంటిది. ఖురాన్ గ్రంథం ప్రభోదించే సమానత్వం, సౌభ్రాత్రాలను ముస్లీంలు పాటిస్తారు. నమాజ్ లో పఠించే ఖురాన్ సూక్తులు దైవ అదేశాలకు అనుగుణమైన జీవితం గడిపేందుకు ఏలగైతే ఉపకరిస్తాయో రంజాన్ ఉపవాసాలు సైతం మనిషిలో మనోనిగ్రహం. సహనం, స్థైర్యం, దైవబితి, దాతృత్వం పెంపొందిస్తాయి. అందుకే నెలంతా ఉపవాసాలు పాటించాలని విస్తృతంగా దాన ధర్మాలు చేయాలని, తరావి నమాజ్ పాటించాలని సృష్టికర్త ముస్లీంలను అదేశించినట్లు పవిత్ర గ్రంథం ఖురాన్ పేర్కొంది.

ఉపవాసం (రోజా): ఉపవాసంమంటే సంయవనం దురుఉద్దేశాల నుంచి దుష్టవాంఛల నుంచి కాపాడుతుంది. మహ్మద్ ప్రవక్త నిర్దేశానుసారం ముస్లీంలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తారు. ఉత్తమ మానవత్వాన్ని పెంచే ఈ ఉపవాసం ప్రేమ దయారుపాల్లో బహిర్గతమవుతుంది. సాటి మనిషి వృధా భరిత జీవితాన్ని ఎలా అర్థం చేసుకోవాలో భోదిస్తుంది. మానవున్ని పరిణిత కలిగిన వ్యక్తిగా మారుస్తుంది. పరుల సుఖశాంతుల కోసం జీవించేలా చేస్తుంది. ఉపవాసం అధ్యాత్మికమైన ప్రాణవాయువు రంజాన్ మాసంలో అన్ని రోజులు నిరహార దీక్షలో ఉండి తమ ధోరణి వల్ల ఏర్పడిన సమస్యల్ని జరిగిన పాపకృత్యాల్ని తలచుకొని పశ్చాత్తాపంతో మన్నించుమని అల్లాహ్ ని ఎవరు వేడుకొంటారో వారి లక్ష్యం నేరవెరినట్లేనని ఇస్లామ్ ప్రకటిస్తుంది. ఈ ఉపవాసాన్ని అరబిక్ భాషలో "సౌమ్" అంటారు. సౌమ్ అంటే ఏదైనా ఒక వస్తువుకు దూరంగా ఉండటమని అర్థం. ఉషోదయం నుంచి సూర్యస్తమయం దాక తినడం త్రాగడం వంటి వాటికే కాక మనోవాంఛలకు దురుఅలవాట్లకు దూరంగా ఉంటారు. కనుక సౌమ్ (పవిత్ర మాసం) స్థారకమై వెలిసింది. రోజా ఉండే వారు ఉష:కాలనికి ముందే మేల్కోవాల్సి ఉంటుంది. తెల్లవారు జూమునా నాలుగైదు గంటల మధ్య అన్నపానీయాలు సేవనం పూర్తి చేస్తారు. దీన్ని "సహేరి" అంటారు. ఇక సూర్యాస్తమయం కాగానే ఉపవాస దీక్ష విరమణ చేస్తారు. దీన్ని "ఇఫ్తార్" అంటారు. ఉపవాస వ్రతం పాటించే వారు ఈ మాసమంతా రోజు అయిదు వేళల నమాజ్ కాక రాత్రి అదనంగా తరావి నమాజ్ ఉంటుంది. మసీదుల్లో ముస్లీంలు తన్మయులవుతారు. ప్రతి ఇల్లు సహేరి– ఇఫ్తార్ తో కొత్త శోభతో అలరారుతుంది. అందరిలోను సేవా దృక్పథం అత్మీయతా భావాలు వెలవడుతాయి. తనలోని కారుణ్య గుణం తన దాసులైన మానవుల్లోను ఉండటాన్ని చూసి అల్లాహ్ ఇష్టపడుతాడు. కరుణించేవాడైనా అల్లాహ్ పేరిట ప్రతి మంచి పని ప్రారభించాలంటుంది. ఇస్లామ్ శాంతి సహనం సామరస్యం త్యాగం ఆధ్యాత్మక ప్రధాన లక్ష్యంగా రూపుదిద్దుకుంటుంది. రంజాన్ మాసం స్వార్థానికి పరమ విరోధిగా ఉండమని బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త ఒక సారి ఇలా చెప్పారు. ఉపవాసంలో ఉండి అసత్యం పలికితే ఆ వ్యక్తి కేవలం ఆకలి దప్పులతో ఉన్నట్లు లెక్కఅల్లాహ్ దృష్టిలో అతని ఉపవాసానికి ఎలాంటి విలువ ఉండదు. ఉపవాస లక్ష్యం మనిషి ఆకలి దప్పులతో ఉంచటం కోసం కాదు అసమయంలో అల్లాహ్ పై విధేయత కనబరిచి తన పరిధిలో మరింత పవిత్రంగా ఉండటం అలవరుచుకోవడానికి ప్రభువు నిషేదించిన చెడులకు దూరంగా ఉంచటానికి రంజాన్ మాసం తరువాత కూడ అదే స్ఫూర్తిని కొనసాగించాలి. ఇది ఇస్లాం జీవన విధానంకావాలని నెల రోజుల పాటు చిత్త శుద్ధితో పాటు పరలోక ప్రతిఫల ఆపేక్షతో పచ్చినీరు కూడ తీసుకొకుండా మనోవాంఛలకు దూరంగా కఠిన ఉపవాస దీక్ష నిర్వహించిన తర్వాత వ్యక్తి మనసు శరీరం పూర్తిగా పరిశుద్ధమవుతాడు. రంజాన్ తర్వాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయో ప్రమాదం ఉండదు. తన పక్క వ్యక్తి ఆకలితో అలమటిస్తుండగా తాను మాత్రం సుఖసంతోషాలతో గడపడం సరికాదని మహ్మద్ ప్రవక్త భోదించారు.

ఫిత్రా:

రంజాన్ నెలలో రెండు విధాలుగా దానం చేస్తారు. మొదటిది ఫిత్రా దీన్ని రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు నిరుపేదలకు చెల్లిస్తారు. ఈ దానం వల్ల పేదల పండుగ అవసరాలు తీరుతాయి. అందువల్ల వాన ఫిత్రాను పండుగ కన్నా వారం రోజుల ముందే ఇవ్వాలి. ఆపైకంతో పేదలు నూతన వస్త్రాలు కొంటారు. ఫిత్ర దానం చెల్లించినంతవరకు రంజాన్ ఉపవాసాలు ఫలప్రదం కాదని ఇస్లామ్ చెప్తుంది. ఫీత్రాకు ముస్లీయేతరులు అర్హులే. కులమతాల విచక్షణ చూపడం ధర్మం కాదంటోంది ఇస్లామ్.

జకాత్ పేదలకు ఆర్థిక హక్కు. రెండవ దానం జకాత్ ?జకాత్ అంటే అరబిక్ భాషలో పరిశుద్ధ పరచడం అభివృద్ధి పరచడం అని అర్థాలు? సంపన్నుల వద్ద నిలువ ఉన్న ధనంతో రెండున్నర శాతం ప్రతి సంవత్సరం అల్లాహ్ కానుకగా నిరుపేదలకు అందజేయాలి. సత్కార్యలకు వినియోగించాలి. ముస్లీంలు జకాత్ చెల్లింపులకు రంజాన్ ను ఎంచుకుంటారు. ఇస్లాం ధర్మశాస్త్రానుసారంగా నమాజులు,ఉపవాసం చేసినట్లే జకాత్ సైతం తప్పనిసరిగా పాటించాల్సిన విధి. ఉపవాసం శారీరక పరమైన ఆరాధన అయితే జకాత్ ఆర్థికపరమైన ఆరాధన. దానం వల్ల మానవుల్లో త్యాగం సానుభూతి సహనం పెంపొందుతాయి. ఆత్మ పరిశుద్ధమవుతుంది.

ఎత్తెకాఫ్:

ముస్లీం యువకులు రంజాన్ నెలలో పూర్తిగా దైవ ప్రార్థనలో తలమునకలై మసీదుల్లోనే ఉంటారు. అన్నం నీరు అంతా అక్కడే దీనినే ఎత్తెకాఫ్ అంటారు. ఈ మాసం చివరి



10రోజుల్లో ప్రాపంచిక వ్యవహారాలతో సంబంధం లేకుండా కేవలం దైవారాధన దైవనామస్మరణాలతో మసీదుల్లో అయిన ఎత్తెకాఫ్ వేళ మసీదు నుంచి బయటికి రారు. అసలు ఇంటి విషయాలను పూర్తిగా పట్టించుకోరు. మచ్చుకు 10 రోజుల పాటు మసీదులో ఎత్తెకాఫ్ నిర్వహించాలి. దీనితో చేడును దరికి రానీయక పోవడం అత్మనిగ్రహం భక్తి వంటి మాననీయ గుణాలు అలవడుతాయి.

ఫర్జ్:

ముస్లీంలు తప్పకుండా పాటించాల్సిన నిబంధనలే ఫర్జ్ ఇవీ చట్టంలోని రూల్స్ వంటివన్నమాట. వీటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లంఘించకూడదు. నమాజ్ చేయడం రోజా జకాత్ పాటించడం హజ్ యాత్ర వారి తల్లిదండ్రుల్ని భార్య పిల్లలను పోషించడం రోజుకు 5 వేళల నమాజ్ చేయడం వంటివి ఫర్జ్ వీటిని ఉల్లఘించే విల్లేదు.

సున్నత్:

మహ్మద్ ప్రవక్త పాటించిన సంప్రదాయాన్ని నియమాలను సున్నత్ అంటారు. ఆయన పాటించిన అన్ని విషయాల్ని ఆచరించాలి. నమాజ్ కు ముందు వజు చేయడం నియమం?

హదీస్:

మహమ్మద్ ప్రవక్త ఉపన్యాసాల సముహరమే హదిస్? ఇస్లాం ప్రకారం జీవితంలో ఏలా నడుచుకోవాలో పలుసందర్భాల్లో ఆయన తన శిష్యులకు సూచించారు వీటినే హదీస్ అంటారు?

లైలతుల్ ఖద్ర్ (షబ్ ఎ ఖద్ర్)

రంజాన్ నెల చివరి 10 రోజుల్లో అత్యంత శుభ్రప్రదమైన రాత్రి ఒకటుంటుంది. అది 1000 మాసాల కన్న శ్రేష్టతరమైందని ఖురాన్ వివరిస్తుంది. ఈ రేయిని లైలతుల్ ఖద్ర్ అంటే మహత్వపూర్ణమైన రాత్రి అని అర్థం. ఈ రాత్రే దివ్యఖురాన్ అవతరించిందని విశ్వాసం. 1000మాసాలంటే ఒక జీవితం కాలమని భావించి 83 సంవత్సరాలు క్రమం తప్పకుండా చేసే ఆరాధన కన్నా ఈ రాత్రి చేసే ఆరాదన మహత్తరమైంది. ఈ రాత్రంతా మేలుకొని ప్రార్థనల్లోను ధ్యానంలోను గడిపితే హృదయాల్ని అవరించిన అజ్ఞానపు అంధకారం తొలిగిపొయి అధ్యాత్మిక తేజం మనశ్శాంతి " లభిస్తాయని పుణ్యప్రాప్తి జరుగుతుందని విశ్వసిస్తారు. ఇందుకు సంబందించిన అనేక ఉపదేశాలు ఈరాత్రి వింటారు. హృదయం ప్రశాంతమవుతుంది. నిర్మలమై పరోపకార సౌరభాన్ని వెదజల్లుగలుగుతుంది.

రోజా విదులు.. సాధరణంగా ప్రతి విశ్వాసి రంజాన్ నెలలో రోజాతో పాటు అవయావాల రోజా పాటించాలి. దీనికి ఆరు విధాలైన విధుల్ని దృష్టిలో పెట్టుకోవాలి.

1) చూపుకు సంబంధించిన రోజా: చూపులు కిందికి వాల్చుకొవడం,మర్యాద కళ్ళతో మసీదున్న చూడండి. పవిత్ర ఖురాన్ చూడండి. వీలైతే కాబా గృహ కాంతుల్ని చూడండి. సువాసన భరితమైన మక్కా నగర (మిగతా 2లో)

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క సచివాలయంలో సమీక్షసమావేశం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 1

హాజరైన మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సేర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని నిర్ణయం

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ముస్లింల అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఓ విద్యార్థీ! పరీక్షలకు సిద్ధమేనా...?



ఓ విద్యార్థీ! పరీక్షలకు సిద్ధమేనా?
ఆసన్నమైనవి అమృత ఘడియలు
నీ చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించేందుకు
లక్ష్యసాధనకు ముందడుగు వేసేందుకు...
పరీక్షలు ఎదుర్కొనేందుకు సంసిద్ధమా?
కాలమనే మహాకావ్యాన్ని చూసుకుంటూ
చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచేందుకు
కాలాన్ని గౌరవిస్తూ ముందుకు నడువు...
ప్రతి మనిషి జీవితంలో లక్ష్యం ఉండాలి
మలుచుకోవాలి మార్గాన్ని అందంగా
వేసే ప్రతి అడుగు నిలవాలి ఇంధనంగా
పూల బాటలో చందనంగా సాగాలి నీ బ్రతుకు..
ఆశలన్నీ నిజం కావాలంటే
సూర్య చంద్రలతో కలిసి శ్రమించాలి
నిత్యం కలలుగంటూ
అందుకు తనువును మనసును నిలపాలి..
గురువనే కాలాన్ని అనుసరిస్తూ
విద్యార్థి జీవితాన్ని అభ్యసిస్తూ
చిన్నవైన పరీక్షలను ఎదుర్కొంటూ
చివరి అంచున విజయం సాధించేందుకు..
కాల పరీక్షలకు నిలబడి
స్వయంకృషితో అడుగులు వేస్తూ
చదివిన అనుభవాన్ని రంగరించుకుంటూ
ఆశల ప్రయాణం బాటసారిలా సాగించాలి..
లక్ష్యం నిర్ణయించుకుని
సవాలక్ష సమస్యలు ఎదుర్కొంటూ
ఎదురయ్యే ఆటుపోట్లను అధిగమించి
లక్ష్యసాధనలో పద్మవ్యూహాన్ని ఛేదించాలి..
సమయస్ఫూర్తిలో వేగాన్ని పెంచుతూ
ప్రశ్నలకు సమాధానం వెతుకుతూ
ప్రతి ప్రశ్నను సూక్ష్మ దృష్టితో చూస్తూ
అనుకున్న విజయాన్ని ఒడిసి పట్టాలి...
వేసే ప్రతి అడుగులన్నీ విజయం వైపే
చెక్కుచెదరని ధైర్యముతో నడుస్తూ
వ్యక్తి శక్తిగా మారిపోతూ
చరిత్రకు సాక్ష్యంగా నిలవాలి...
విద్యార్థి జీవితాన్ని మలుస్తూ
సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ
రాసే పరీక్ష వైపు దృష్టిని కేంద్రీకరిస్తే
నీ విజయం అంబరంలో సంబరం అవుతుంది..
ఓ విద్యార్థి సమయం ఆసన్నమైంది
నీ చేతిరాతకు ప్రాముఖ్యత పెరిగింది
మార్కులన్నీ నీ జీవితానికి సోపానాలు
సాధించిన స్థానం నీ లక్ష్యానికి బాణాలేగా..
ఇందులో తల్లిదండ్రుల ఆశ ఉన్నది
చదువు చెప్పిన గురువుల బాధ్యత ఉన్నది
నీ భుజాలపై సమాజపు స్వప్నం దాగుంది
అందరినీ గెలిపించే బాధ్యత నీదే సుమా..

# మండలంలో ఇటీవల మరణించిన పలుకుటుంబాలను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి




**నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్/**

ఖానాపురం మండలం బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుంచరపు వెంకట్ రెడ్డి తండ్రి కుంచారపు రామ్ నర్సింహారెడ్డి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి , బుధరావుపేట పార్టీ మండల నాయకులు పులిగిల్లా యాదగిరి నానమ్మ పులిగిళ్ళ లచమ్మా ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపురం గ్రామ పార్టీ బి ఆర్ ఎస్ నాయకులు వేములపల్లి వెంకటేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది



**నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్**

నర్సంపేట మాజీ మున్సిపల్ 23 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి బాణాల ఇందిరా భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాల రాంబాబు గుండె పోటుతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చి రాంబాబు అంతిమ యాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి,వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట**

జిల్లా మక్తల్ నియోజకవర్గం దార్లపల్లి గ్రామానికి చెందిన శంక్రమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కోరారు దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన లక్ష 70 వేల విలువైన ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే శనివారం బాది త కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పి 4 కాన్సెప్ట్ చంద్రబాబు ఆలోచన అమలైతే పేదరిక నిర్మూలన




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1**

చంద్రబాబునాయుడు పి 4 అనే విధానం గురించి ఎన్నికల ముందు నుంచీ చెబుతున్నారు. దీన్ని ఉగాది నుంచి అమల్లోకి తేవాలనుకుంటున్నారు. పీ4 అంటే ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ – బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనుకోవచ్చు. సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం ముఖ్య ఉద్దేశమని చంద్రబాబు చెబుతున్నారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ధి పొందుతాయి. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు. లబ్ధిదారుల ధృవీకరణ పూర్తి అయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫామ్‌లో ఆయా కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. లబ్ధి పొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్ వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు.స్వచ్ఛంధంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చని చంద్రబాబు చెబుతున్నారు. ఈ ప్రోగ్రామ్ సక్సెస్ అయితే.. ఏపీలో పేదరికం చాలా వరకూ తగ్గిపోతుందని అంచనా వేస్తున్నారు. ఉన్నతవర్గాలు పేదల అభ్యున్నతికి సహాయపడే కొత్త కాన్సెప్ట్ అవుతుంది.

# రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన ప్రధానిమోదీ.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1**

ప్రముఖ కవి అమీర్ ఖుస్రో స్మారక కార్యక్రమంలో మోదీ. ఆకర్షించిన సాంస్కృతిక కార్యక్రమాలు. మనదేశంలో సూఫీ సంప్రదాయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశ ఉమ్మడి వారసత్వంలో సూఫీ ఒక భాగం ప్రధాని మోదీ.

## మొదటి పేజీ తరువాయి

# పవిత్ర జీవన దీప్తి.... రంజాన్ స్ఫూర్తి

వీధులను దర్శించండి. అంతేకాని అల్లాహ్ నిషేదించిన వస్తువులను చూడకండి. స్త్రీలను చూడకండి. దైవభక్తిని దూరం చేసే ఏ చూపును చూడకండి.

2) నాలుక రోజా: అసభ్యకరమైన మాట నోటితో రాకూడదు. మాట్లాడేటప్పుడు సభ్యత గల మాటలే మాట్లాడాలి. ఖురాన్ పఠణం చేయండి. ఖురాన్ ను దర్శించండి. దైవనామస్మరణ చేయండి. దేవుని గొప్పతనాన్ని ప్రశంసించండి. అనవసర విషయాలు మాట్లాడకండి. తీట్లు పరోక్ష నింద చాడీలు మొదలైన వాటి జోలికి పోకండి. శరీరానికి ఏదైనా మురికి అంటితే దాన్ని కడిగేస్తే పోతుంది కాని నోటిని సప్త సముద్రాలతో కడిగినా అమురికి పోదు.

3)చేతి రోజా:

చేతిని పుణ్యాకార్యం కోసం మాత్రమే ఉపయోగించాలి. మూత్ర శుద్ధి లేకుండా దివ్యఖురాన్ ను తాకరాదు. పుణ్యపురుషులతో చేతిని కలుపాలి. చేతులెత్తి దరుదే షరీఫ్ అర్పించండి. 4)కాళ్ళ రోజా:

నడిస్తే పుణ్యకార్యలు చేసేందుకు నడవాలి. మసీద్ వైపు నడవాలి. పుణ్యాకార్యాలను ప్రోత్సాహించాలి. సహాయం చేసేందుకు నడవాలి.

5)హలాల్ సంపాదన: దీనినే దర్మ సమ్మతమైన సంపాదన అంటారు. ఇఫ్తార్ చేసే సమయంలో తీసుకోవాలి. ఎందుకంటే గొంతు వరకు నిండినా కడుపు కంటే అయిష్టమయినది అల్లాహ్ వద్ద మరేది లేదు.

6)భయం ఆశ:

రోజా విరమించిన తర్వాత భయం ఆశ వంటి భావం ఏర్పాడాలి. అల్లాహ్ తమ వ్రతాన్ని అంగీకరించి తన్ను తన ప్రియదాసుల్లో చేర్చుకుంటాడన్న ఆశతో ఉండాలి. జీవితాన్ని సద్భావనలతో సహకారం సహజీవనం వంటి ఉన్నత గుణాలతో సలీకృతం చేసుకున్నప్పుడే ఇహపర సుఖాలు ప్రాప్తిస్తాయన్నది రంజాన్ సందేశం.

# అక్రమ కట్టడాలు తక్షణమే కూల్చివేయాలి. సిపిఐ




నివాస న్యూస్ ప్రతినిధి ఆత్మకూరు మండలం భూ కబ్జాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి. రోడ్డుపై అక్రమ నిర్మాణం చేస్తున్న బంగారు శ్రీనుపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి. ఏ.అబ్రహం సిపిఐ జిల్లా నాయకులు. కబ్జాల చెర వీడే వరకు పోరు ఆగదు.కె విజయ రాములు సిపిఐ జిల్లా కార్యదర్శి. కొనసాగుతున్న సిపిఐ వీరవధిక నిరసన. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ.ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు మూడవ రోజు నిరవధిక నిరసన కొనసాగింది. ఈ ఆందోళన శిబిరాన్ని కి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు అబ్రహం మాట్లాడుతూ:– ఆత్మకూరు పట్టణంలో 10% భూమి నీ భూకబ్జాదారుల నుండి ప్రభుత్వం గుర్తించి వెలికి తీయాలని అన్నారు. అదేవిధంగా టీఎన్జీవో బిల్డింగ్ పక్కల గల 20 ఫీట్ల రోడ్డు ఆక్రమణకు గురవుతున్నదని అందుకు కారకులైన బంగారు వ్యాపారస్తుడు బంగారు శ్రీను పై వెంటనే పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని అందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్, టి పి ఓ ,లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని భూ కబ్జాలపై మున్సిపల్ శాఖ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడుతూ మూడు రోజులుగా తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష ఏర్పాటు చేసిన నేటి వరకు అధికారులు స్పందించడం లేదని చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఏఐటియూసి బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ:–బంగారు శ్రీను బాగోతం అవినీతిమయంగా ఉందని రోడ్లు కబ్జా , కబ్రస్తాన్లను భూకబ్జాలకు పాల్పడుతూ ఉంటే ప్రజలు క్షమించరని హెచ్చరించారు సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపునకు కార్మిక సంఘంగా సంపూర్ణ మద్దతిస్తున్నామని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యని పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు మాట్లాడుతూ:–భూ కబ్జాల బాగోతం బయటపెట్టి భూకబ్జాదారులక్షర వీడే వరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీహరి,ఏ భాస్కర్, మోష,ఎన్ ఎఫ్ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి గీతమ్మ, నిస్సార్, సౌలు , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 1**

పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయని హామీ పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు విశ్రమించవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదవులు రాని వారు నిరుత్సాహపడవద్దని, కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. నాలుగైదేళు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం నమ్మకంగా పనిచేసిన వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చినట్లు చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు.




ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, మార్చి 10వ తేదీ లోపు జిల్లాల వారీగా ఇంఛార్జ్ మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆయన అన్నారు.

# రాయలసీమలో వలసలు లేకుండా చూడాలని తమ ప్రభుత్వ లక్ష్యమని విద్య ఐటీ శాఖల మంత్రి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1**

రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.స్వామి వారిఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రినారాలోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టాభిషేక మహోత్సవంఅనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్‌పాల్గొన్నారు.ఆలయప్రాంగణంలో నూతనంగా



నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు.

# సీఎంఆర్ ధాన్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : సీఎం ఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సీఎం ఆర్ పద్ధతిలో మిల్లులకు తరలించడం జరుగుతుందని, నిర్దేశించిన బియ్యం ప్రభుత్వానికి ఇవ్వకుండా మిల్లర్లు బయట మార్కెట్లో విక్రయిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం.అశ్వారావుపేట – జీలుగుమిల్లి మధ్య అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి నుండి నిఘా వేసిన టాస్క్ ఫోర్స్ బృందం 12 బియ్యం లారీలను తనిఖీ చేశారు. నల్గొండ, వరంగల్,ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ కాకినాడ పోర్ట్ కు బియ్యం లోడ్ లోడుతో వెళ్తున్న లారీలను ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద నిలిపి సోదాలు



నిర్వహించారు.ఎక్కడ నుండి బియ్యం లారీలు వస్తున్నాయి.? ఎక్కడకు తరలిస్తున్నారు? అనే వివరాలను డ్రైవర్లు నుండి సేకరించారు.

# పెరిగిన ఆయిల్ ఫాం గెలల ధరలు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట ఈ ఏడాది ఆయిల్ ఫాం గెలలు ధరలు ఆశాజనకంగా ఉన్నాయి.గతేడాది తో పోల్చితే ఈ ఏడాది గెలలు ధర వేల ల్లో పెరుగుదల కనిపిస్తుంది. జనవరి లో టన్ను గెలలు ధర రూ.20,487 లు ఉండగా ఫిబ్రవరి నెలలో దిగుబడి అయిన గెలలు కు టన్నుకు రూ.20871 లు గా ఆయిల్ ఫెడ్ ఎం.డీ యాస్మిన్ బాషా శనివారం ఉత్తర్వులు జారీ చేసారు.దీంతో జనవరి కంటే ఫిబ్రవరిలో టన్నుకు రూ.384 లు పెరుగుదల ఉంది.


# నేడు అనంతపురంలో హోంమంత్రి అనిత పర్యటన



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 1**

పి టి సిగ్రౌండ్‌లో ఎస్ ఐ.ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు కమాండ్ కంట్రోల్ భవన నిర్మాణానికి భూమిపూజ పాల్గొననున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, అధికారులు

# రేపటి నుంచి జాగ్రత్త



**విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 1**

విజయవాడ కమిషనరేట్ పరిధిలో రేపటి నుంచి కొత్త వాహన రూల్స్ అమల్లోకి రానున్నాయి. హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వారికి, వెనుక కూర్చొని పెట్టుకోని వారికి, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడింగ్కు 1000, ఇన్సూరెన్స్ లేకపోతే ?2000(తొలిసారి), రెండోసారి 4000, లైసెన్స్ లేకుండా బండి నడిపితే 5000, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వారికి 1500, ఫోన్ మాట్లాడుతూ బండి నడిపితే 1500 ఫైన్ వేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# ఇద్దరు యువకుల ప్రాణాలు తీసిన అక్రమ ఇసుక రవాణా

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 1**

ఆరుబయట పడుకున్న ఇద్దరు యువకుల పైనుండి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్లు ప్రభుత్వం తెచ్చిన 24 గంటల ఇసుక రవాణా కారణంగా అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గొంపెనగూడెంలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ, ఆరుబయట పడుకున్న ఇద్దరు యువకుల పైనుండి వెళ్లిన ఇసుక ట్రాక్టర్లు ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, తమ ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్న స్థానికులు

# ఆనందంతో కూడిన జీవితాన్ని ప్రజలకు అందించడమే ఏపీ ముఖ్యమంత్రి లక్ష్యం

## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2025 లో




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1**

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది కేవలం ఒక నానుడి కాదు. అక్షర సత్యం. కుటుంబంలోని ఒక వ్యక్తి తీవ్ర అనారోగ్యానికి గురైతే చికిత్స ఖర్చుల కోసం ఆస్తులు అమ్ముకుని ఆ కుటుంబమే అప్పుల పాలైన పరిస్థితులను ఎన్నింటినో చూస్తూ ఉన్నాం. అభివృద్ధి, ఆరోగ్యం, ఆనందంతో కూడిన జీవితాన్ని ప్రజలకు అందించడమే చంద్రబాబుగారి లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్2025

# పరేడ్ గ్రౌండ్ లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రారంభించే పథకాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1**

మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి ప్రారంభించనున్న సీఎం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు 32 జిల్లాల్లో జిల్లాకు 2 మేగా వాట్ల చొప్పున 64 మేగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన ఇందిరా మహిళా శక్తి- 2025 విడుదల 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్

# పోసాని గుండెనొప్పి డ్రామా పోలీసుల క్లారిటీ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1**



ఛాతి నొప్పి అంటూ హడావుడి చేసిన పోసాని కృష్ణమురళి తీరుపై పోలీసులు ఆగ్రహంగా ఉన్నారు. తనకు గుండె జబ్బు ఉందని దానికి టాబ్లెట్లు వాడుతున్నట్లుగా చెబుతున్న ఆయన హఠాత్తుగా సెల్ లో తనకు చాతి నొప్పిగా ఉందని విలవిల్లాడారు. నిజమే అనుకుని పోలీసులు ఆయనను ముందుగా రాజంపేట సబ్ జైలు నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఎందుకైనా మంచిదని కడప రిమ్స్ తీసుకెళ్లి టెస్టులు చేయించారు. అయితే అంతా నార్మల్ గానే ఉందని తేలింది. దీంతో పోసాని డ్రామాలాడారని పోలీసులు మండిపడ్డారు. రాజంపేట సబ్ జైల్లో పోసాని చాతీ నొప్పి అంటూ తెలిపాడని. వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించామన్నారని రైల్వే కోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రాజంపేట నుంచి కడప రిమ్స్ కు తరలించి మరోసారి మెరుగైన చికిత్స అందించామన్నారు. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు..పోసాని డ్రామా ఆడుతున్నాడని .. ఈసిజి తో పాటు రక్త పరీక్షలు నిర్వహించామన్నర్నా. రిమ్స్ లో వైద్య పరీక్షలు అనంత మళ్ళీ రాజంపేట సబ్ జైలు నుంచి ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడినుంచి ఎందుకైనా మంచిదని కడప రిమ్స్ తీసుకెళ్లి తరలిస్తామని ప్రకటించారు కస్టడీకి ఇస్తారేమోనన్న భయంతో బెయిల్ వచ్చేలా చేయడానికి పోసాని తనకు ఉన్న యాక్టింగ్ టాలెంట్ ను పోలీసుల వద్ద చూపిస్తున్నట్లుగా తెలుస్తోందిం.వైసీపీ తరపున వచ్చిన, లాయర్లు కూడా అలాంటి సలహాలు ఇచ్చి ఉంటారని. అందుకే ఆయన ఇలా ప్రవర్తిస్తున్నాడని భావిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు లేకపోయినా ఉన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆయనకు పూర్తి స్థాయి పరీక్షలతోనే చెక్ పెట్టాలని పోలీసులు భావిస్తున్నారు.

# బిసి పొలిటికల్ జెఏసి మహిళా విభాగం జిల్లా కన్వీనరుగా స్వప్న యాదవ్

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**



బిసి పొలిటికల్ జెఏసి మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనరుగా మదనపూర్ మండలం గోపన్ పేట గ్రామానికి చెందిన స్వప్న యాదవ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని నిర్వహించిన బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా సమావేశంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి, మహిళలను చైతన్యం చేసి బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని సూచించారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో అమానుష ఘటన వెలుగు చూసి

## అమానవీయం ..తల్లిని రోడ్డుపై వదిలేసిన కుమారుడు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1**



వనస్థలిపురంలోని మన్సురాబాద్‌లో కన్నతల్లిని కుమారుడు, రోడ్డుపై అమానవీయం.. తల్లిని రోడ్డుపై వదిలేసిన కుమారుడు (వీడియో)హైదరాబాద్‌లో అమానుష ఘటన వెలుగు చూసింది. వనస్థలిపురంలోని మన్సురాబాద్‌లో కన్నతల్లిని కుమారుడు రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. అయితే వృద్ధురాలిని కాలనీవాసులు అక్కున చేర్చుకొని అబ్దుల్లాపూర్ మెట్‌లోని ఆలేటి వృద్ధాశ్రమానికి తరలించారు. వృద్ధురాలు యాదాద్రి జిల్లా నారాయణపురం మండలానికి చెందిన ధర్మీగా గుర్తించారు. జిల్లా నారాయణపురం మండలానికి చెందిన ధర్మీగా గుర్తించారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి హైకోర్టు సీనియర్ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ



గాజువాక,నివాస్ న్యూస్ మార్చి 1 ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక దృఢత్వానికి క్రీడలు మంచి సాధనాలుగా ఎంతగానో ఉపయోగ పడతాయని,కావున ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపుతూ. ఉత్తమ శిక్షకుల వద్ద క్రీడల్లో ప్రావిణ్యతను పెంపొందించుకునే విధంగా ముందడుగు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)సీనియర్ న్యాయవాది,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత కార్పోరేషన్ మాజీ డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు,అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ బంగారు పతక విజేత అండిబోయిన లక్ష్మీ చిన్నారుల తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు పరిధిలో ఉన్న ఉక్కు కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్(సీడబ్ల్యూసీ) లో"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్"అధ్యక్ష కార్యదర్శులు అండిబోయిన అప్పారావు,మరలా భాస్కరరావు సంయుక్త ఆధ్వర్యం లో"సెవెంత్ బెంచ్ ప్రెస్ ఫోర్త్ డెడ్ లిఫ్ట్ స్టేట్ లెవెల్"పోటీలను ఈనెల ఒకటి రెండో తేదీల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ క్రీడా వేడుకకు ముఖ్య అతిథిగా అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ బంగారు పతక విజేత అండిబోయిన లక్ష్మి హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు,అనంతరం జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి అండిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాల నలుమూలల నుంచి ఈ క్రీడా వేడుకకు సుమారు రెండు వందల మంది క్రీడాకారులు హాజరు కావడం మీలో నిగూఢంగా దాగివున్న క్రీడా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోందని,అంతేకాకుండా ఈ పోటీలలో సబ్ జూనియర్స్, జూనియర్స్,సీనియర్స్ మాస్టర్స్ 1,2,3 కేటగిరీలో స్త్రీ పురుషులు(మెన్ అండ్ ఉమెన్)క్రీడాకారులు పోటీ పడుతున్నారని,ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు స్వర్ణ,రజిత,కాంస్య పతకాలతో పాటుగా ధృవీకరణ (సర్టిఫికెట్)పత్రాలను అందజేయడం జరుగుతుందని, ఈ పోటీలలో అందరికన్నా ఎక్కువ బరువులు ఎత్తి(లిఫ్ట్)చేసి మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులకు"స్ట్రాంగ్ మెన్ / ఉమెన్"టైటిల్ తో ఘనంగా సత్కరించడం జరుగుతుందని,ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికి పేరు పేరునా మా హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని,అంతేకాకుండా ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో అవకాశం కల్పించడం జరుగుతుందని, ఇటువంటి క్రీడల్లో ఉన్నతంగా రాణించిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని,కావున ప్రతీ ఒక్కరు గెలుపే ధ్యేయంగా ఆడి ఉత్తమ శ్రేణిలో రాణించాలని క్రీడాకారులు హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,ఈ క్రీడా వేడుకలో అంతర్జాతీయ బంగారు పతక విజేత రాపాక రమేష్ యాదవ్,అనురాధ, పేర్ల సత్యారావు,రాంబాబు,రేష్మ,అప్పారావు,పుల్లయ్య,శ్రీనివాస రాజు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,విద్యార్థినీ విద్యార్థులు,న్యాయ నిర్ణేతలు, క్రీడాకారులు,క్రీడాభిమానులు,విశ్లేషకులు పాల్గొని నిర్వహించారు.

# నేటి నుంచి రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆళ్ళపల్లి/ గుండాల ఆళ్ళపల్లి గుండాల మండలాల్లో శనివారం ఆకాశంలో నెలవంక దర్శనమిచ్చింది. దీంతో ఆదివారం నుంచి రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానుంది. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు చేస్తారు. ఈ మాసంలో తమ సంపదలో కొంత భాగాన్ని పేదలకు దానం చేస్తారు. సౌదీ అరేబియాలో శుక్రవారం చంద్రవంక దర్శనమివ్వగా శనివారం నుంచే రంజాన్ ఉపవాసాలు మొదలైన విషయం విదితమే. కాగా, రంజాన్ మాసంలో ఆళ్ళపల్లి, గుండాల, మర్కోడు, కాచనపల్లి, మామకన్ను, తదితర గ్రామాల్లోని ముస్లింలు ఒకరినొకరు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వీహెచ్ నివాసంలో మున్నూరుకాపు నేతల సమావేశం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గంలో మున్నూరుకాపులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, పార్టీల్లోనూ ప్రాధాన్యత కూడా దక్కడం లేదని ఆ సామాజిక వర్గం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు నివాసంలో మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి కీలక నేతలు హాజరయ్యారు. మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత దక్కడం లేదని పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కులగణనపై కృతజ్ఞత సభ పెడదామని కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కులగణన సరిగ్గా చేయలేదని పలువురు మున్నూరు కాపు సామాజిక వర్గం నేతలు వ్యాఖ్యానించారు. మన సామాజిక వర్గం సంఖ్యను తగ్గించారని పేర్కొన్నారు. మంత్రివర్గంలో మున్నూరు కాపులకు ప్రాధాన్యత లేకపోవడం ఇదే తొలిసారి అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



త్వరలో మున్నూరు కాపుల సభను నిర్వహించాలని నేతలు నిర్ణయించారు.

# రామగుండంఆర్జీ- 3లో 104 శాతం బొగ్గు ఉత్పత్తి





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1

ఫిబ్రవరిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జీఎం సుధాకరరావు శనివారం వెల్లడించారు. ఫిబ్రవరిలో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5. 44లక్షల టన్నుల లక్ష్యానికిగాను, 5. 64లక్షల టన్నులతో 104శాతం బొగ్గు ఉత్పత్తితోపాటు నిర్దేశించిన 40. 30లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి (మట్టి) వెలికితీత లక్ష్యానికిగాను, 37. 05లక్షల క్యూబిక్ మీటర్లతో 92శాతం ఓబి(మట్టి) వెలికితీత, 5. 92లక్షల టన్నుల బొగ్గు రవాణా చేశాన్నారు.

# తీన్మార్ మల్లన్న బిగ్ షాక్ సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ కులగన ఓ సామాజిక వర్గంపై సొంత పార్టీ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను సస్పెండ్ చేసింది ఈ మేరకు ఇవాళ పి సి సి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందుకు తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్ కుమార్ కు ఫిబ్రవరి 5న పార్టీ షో కాస్ .నోటీస్ పంపింది ఫిబ్రవరి 12 వరకు వివరణ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చింది కానీ, ఎలాంటి వివరణ డీ.ఎస్.కి అందుకోలేదని ఆయన కాంగ్రెస్ పార్టీపై, పదే పదే దూషణలు కొనసాగిస్తున్నారని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు దృష్టిలో ఉ


Phone : 040-24603718
040-24602484
Fax : 040-24602383
040-24601254

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD-500001.

Dr. G. Chinna Reddy
Former Minister & Chairman, DAC

1-3-2025

SUSPENSION ORDERS

The Disciplinary Action Committee of TPCC, has served show cause notice to you on 5-2-2025, for indulging in anti-party activities and asked you to submit your explanation on or before 12-2-2025. But the DAC has not received your explanation so far and again you are continuing your tirade against the Congress Party repeatedly.

Hence, the Disciplinary Action Committee, has decided to suspend you from the Congress Party keeping in view of your anti-party activities.

Dr. G. Chinna Reddy

Ch. Naveen @ Teenmaar Mallanna, MLC.,
Flat No. 103 & 104, Nirmala Kubera Heights,
Villa No. 49, Peerzadiguda, Hyderabad – 500 092.

ంచుకొని,క్రమశిక్షణ చర్య కమిటీ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నిర్ణయించిందని,చిన్నారెడ్డి ఆదేశాలు పేర్కొన్నారు

# నేటి నుంచి విజయవాడలో కొత్త ట్రాఫిక్ రూల్స్ అమలు




విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 1

ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ హెల్మెట్ పెట్టుకోవాలి. లేకపోతే ఇద్దరికీ జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ మర్చిపోతే రూ. 10 వేలు ఫైన్ ఓవర్ స్పీడ్, రేసింగ్ తరహాలో డ్రైవింగ్ చేస్తే శిక్ష తప్పదు రవాణా వాహనాల్లో ప్రయాణికులను ఎక్కిస్తే ఒక్కొక్కరికి రూ.200 చొప్పున జరిమానా విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, రవాణా శాఖ అధికారులపై వాగ్వాదానికి దిగితే చట్టపరమైన చర్యలు

# ఉద్యోగాలతో పాటు ఉపాధినీ కల్పించే నాణ్యమైన విద్యను అందించాలి

## ఎస్ టీ తెరెస పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే దొంతి




నివాస్ న్యూస్ నర్సంపేట

చెన్నారావుపేట మండలంలోని తిమ్మారాయిని పహాడ్ గ్రామంలోనీ ఎస్ టీ తెరెస హైస్కూల్ ఆన్యూవల్ డే వేడుకలకు ముఖ్యఅతిధిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొనీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాలతో పాటు ఉపాధినీ కల్పించే నాణ్యమైన విద్యతో పాటు ఉన్నతమైన విలువలను అలవర్చుకునే విధంగా తీర్చి దిద్దాలని ఎస్ టీ తెరెస పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసి చైర్మన్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు


# ఇంటర్ పరీక్షలుజిరాక్స్ సెంటర్లు మూసివేత!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 1

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే మార్చి 5 నుంచి మార్చి 25 వరకూ జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చూడాలని పోలీసులను సి ఎస్. శాంతికుమారి ఆదేశించారు. పరీక్షలు సజావుగా జరగడానికి చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్లకు సలహాలు, సూచనలిచ్చారు. కాపీయింగ్?కు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వకూడదని సి ఎస్. అధికారులకు స్పష్టం చేశారు.

# తీవ్ర ఉత్కంఠ.. ఆ 5 లొకేషన్లలో ఏముంది?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1

ఎస్ ఎల్ బి సిటన్నెల్లో గల్లంతైనవారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు కొనసాగుతోంది. జి పి ఆర్ పరికరం 5 లొకేషన్లలో మెత్తటి వస్తువులు ఉన్నట్లు గుర్తించింది. అయితే అవి కార్మికుల మృతదేహాలా? లేక వేరే ఏమైనా పరికరాలా? అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. దీంతో ఆ 5 లొకేషన్లలో సిబ్బంది డ్రిల్లింగ్ పనులు చేపట్టారు. 3-5 మీ. తవ్వితే అక్కడ ఏం ఉందనే దానిపై క్లారిటీ రానుంది. మరోవైపు టన్నెల్ బయట అంబులెన్సులు సిద్ధంగా ఉంచారు.

# ఐదో తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులు కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు



మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ మార్చ్1

మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని ఓ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఉపాధ్యాయుడు రేగుచెట్టు రమేష్ ఉపాద్యాయుడు తాకరాని చోట తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని ఇంటికెళ్లి తల్లిదండ్రులకు చెప్పిన విద్యార్థిని ఉపాధ్యాయుడిపై దాడికి యత్నించిన విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని ఉపాధ్యాయుడిని స్టేషన్ కు తీసుకెళ్లి, పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

# రికార్డింగ్ డ్యాన్స్ పేరిట అశ్లీల నృత్యాలు



నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 1

నల్లొండ జిల్లా పెద్దవూర మండలం బట్టిగూడెంలో శుక్రవారం అర్ధరాత్రి రికార్డింగ్ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమంలో రికార్డింగ్ డ్యాన్స్ పేరిట యువతులతో అశ్లీల నృత్యాలు చేయించారు. దీంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అశ్లీల నృత్యాలు చేసినా పోలీసులు నిర్వాహకులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పు బడుతున్నారు.

# గోరంట్ల మాధవ్ పై జిల్లా ఎస్ పి కి ఫిర్యాదు చేసిన టీడీపీ, జనసేన నాయకులు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1

అంతర్యుద్ధం అంటే అర్థం ఏంటి. కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా? మాధవ్ వ్యాఖ్యలపై టీడీపీ, జనసేన నాయకుల ఆగ్రహం మాధవ్ ని అరెస్ట్ చేయాలంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు మాధవ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను ఎస్పీ జగదీష్ కు అందజేసిన నాయకులు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు ప్రజల మధ్య, వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు ఈ కుట్రలు రాజద్రోహం కిందకు వస్తాయన్న టీడీపీ, జనసేన నాయకులు మాధవ్ ని అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి మాధవ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ జగదీష్



# కాంగ్రెస్‌లోనే ప్రత్యేకం మీనాక్షి నటరాజన్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ వచ్చారు. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ తరపున ఇంచార్జ్ గా కొత్త వారు వస్తున్నారంటే.. ముందుగా వారిని కాకా పట్టే బ్యాచ్ ఒకటి ఆమెను కలిసి బోకేలు ఇచ్చి పరిచయాలు పెంచుకుని వచ్చేవాళ్లు. కానీ అలాంటి వాటికి ఆమె అవకాశం ఇవ్వలేదు. పీసీసీ కార్యవర్గ సమావేశం కోసం హైదరాబాద్ వచ్చిన ఆమె అందర్నీ ఆశ్చర్యపరిచారు. రైల్లో వచ్చారు. ర్యాలీలు లాంటివి చేయడం తనకు ఇష్టం ఉండదని.. అలాగే.. కాన్వాయ్ కూడా అవసరం లేదన్నారు. దాంతో రైల్లో కాచిగూడ వచ్చిన ఆమెను పీసీసీ చీఫ్ ఓ పది మంది నేతలతో కలిసి రిసీవ్ చేసుకుని గాంధీభవన్ కు తీసుకెళ్లారు. మీనాక్షి నటరాజన్ చూడటానికి సింపుల్ గా కనిపిస్తారు. కానీ ఆమె కఠినంగా వ్యవహరించే రాజకీయ నాయకురాలు. అందుకే రాహుల్ గాంధీకి ఆమెపై మంచి అభిప్రాయం ఉంది. తమ టీమ్ లో కీలక బాధ్యతలు ఇచ్చారు. తెలంగాణలో ఇప్పటి వరకూ ఇంచార్జ్ గా పని చేసిన దీపాదాస్ మున్షి.. హై క్లాస్ లీడర్. ఆమె హైదరాబాద్ లో ఓ పెద్ద బంగళా అద్దెకు తీసుకుని సమాంతర పాలన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక ఆర్థికపరమైన ప్రయోజనాలూ పొందారని కాంగ్రెస్ నేతలు గుసగుసలాడుకునేవారు. అయితే ఇప్పుడు మీనాక్షి నటరాజన్ విషయంలో అలాంటి ఆడంబరం ఒక్కటి కూడా లేదు. పార్టీ నేతలకు ఆమె చాలా స్పష్టమైన సందేశాన్ని ఎంట్రీ లోనే ఇచ్చారు. కాకా పట్టే లీడర్లకు అవకాశమే ఉండదని సంకేతాలు ఇచ్చారు.



ఫ్లెక్సీ లీడర్లకు కూడా ముందుగానే వార్నింగులు వెళ్లాయి. కాకాలు పట్టేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అది మైనస్ అవుతుందని తెలియడంతో చాలా మంది ఫ్లెక్సీలు పెట్టలేదు. పార్టీ కోసం పని చేసే వారికి మాత్రమే మీనాక్షి నటరాజన్ ప్రాధాన్యం ఇస్తారని క్లారిటీ ఉండటంతో అందరూ తాము పార్టీ కోసం ఏం చేశామో చెప్పుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆమె కూడా.. ఏం పని చేయాలో కాంగ్రెస్ నేతలకు స్పష్టంగానే చెప్పారు. ఇంత కాలం పదవుల భర్తీ కాలేదు. ఆరు మంత్రి పదవులతో పాటు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయలేదు. దీనంతటికి కారణం దీపాదాస్ మున్షినేనని చెబుతారు. ప్రతీ దానికి ఆమె రేవంత్ చెప్పే దానికి భిన్నంగా నివేదికలు ఇవ్వడంతో హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకోలేకపోయిందని చెబుతారు. ఇప్పుడు మీనాక్షి నటరాజన్ నిక్కచ్చిగా ఉంటారు. ఏదో ఒకటి తేల్చేస్తారు. అందుకే పదవులు వస్తాయని కాంగ్రెస్ నేతలు కూడా ఆశపడుతున్నారు.


# ప్రేమించి పెళ్లి చేసుకున్నాడుఆమె చేతిలోనే బలయ్యాడు భర్త ప్రాణం తీసిన అక్రమసంబంధం!

వరంగల్ నివాస్ న్యూస్ మార్చి 1

వరంగల్?లో జరిగిన డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యాయత్నం కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ మర్డర్ ప్లానింగ్ వేసింది మరెవరో కాదు.. సుమంత్ రెడ్డి భార్యనే. తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి ఫ్లోరా కట్టుకున్న భర్తనే చంపాలనుకుంది. ఇందులో భాగంగానే ఈ నెల 20న సుమంత్ రెడ్డిపై తన ప్రియుడు సామ్యూల్తో దాడి చేయించింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన డాక్టర్ సుమంత్. ఎంజీఎంలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12.51 గంటలకు మృతి చెందాడు. దాదాపు 8 రోజులు మృత్యువుతో పోరాడి డాక్టర్ సుమంత్ చివరకు ప్రాణాలు విడిచాడు. నేడు అతడి అంత్యక్రియలు ఖాజీపేటలో నిర్వహించనున్నారు.

ఏం జరిగింది?

కారులో వెళ్తున్న సుమంత్ను అడ్డుకున్న కొంతమంది దుండగులు ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన సుమంత్ను స్థానికులు గమనించి హాస్పిటల్లో చేర్పించారు. అయితే ఈ కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. డాక్టర్ సుమంత్ రెడ్డిని చంపేందుకు సంగారెడ్డిలో మర్డర్ ప్లానింగ్ జరిగినట్టుగా పోలీసులు తేల్చారు. ఈ మర్డర్ ప్లానింగ్ వేసింది మరెవరో కాదు.. సుమంత్ భార్యనే అని గుర్తించారు.



అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తను చంపాలనుకుందని పోలీసులు తెలిపారు. ప్రియుడికి సుపారి ఇచ్చి మరి.తన భర్తను హత్యచేయాలని సుమంత్ భార్య స్కెచ్ వేసినట్లుగా దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.

జిమ్ ట్రైనర్తో అక్రమసంబంధం

డాక్టర్ సుమంత్ రెడ్డి, ఫ్లోరా అనే మహిళ ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. సుమంత్ రెడ్డి కొన్ని రోజుల పాటు డాక్టర్గా సంగారెడ్డిలో పనిచేశాడు. ఆ సమయంలో అతని భార్య ఫ్లోరా ఓ జిమ్కు వెళ్లేది. అక్కడే ఆమెకు సామెల్ అనే యువకుడు పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్తా ఇద్దరి మధ్య వివాహేతర సంబంధానికి దారి తీసింది. అయితే ఈ విషయం సుమంత్కు తెలిసిపోవడంతో ఫ్లోరాను మందలించాడు. ఆ తర్వాత భార్యను తీసుకుని వరంగల్కు షిఫ్ట్ అయిపోయాడు. కాజీపేటలో సుమంత్ ఓ క్లినిక్ పెట్టుకోగా.. ఫ్లోరా రంగశాయిపేటలో డిగ్రీ లెక్చరర్గా పనిచేస్తుంది. అప్పుడప్పుడు ప్రియుడు సామెల్ ను కలుస్తూ ఉండేది. ఇద్దరూ రోజు కలుసుకోవడం కష్టంగా ఉండటంతో భర్తను చంపేయాలని ఫ్లోరా, సామెల్ నిర్ణయించుకున్నారు. సామెల్ కు కొంత డబ్బు ఇచ్చి సుమంత్ను చంపేయమని చెప్పింది ఫ్లోరా. ఈ మర్డర్ చేసేందుకు సామెల్ గచ్చిబౌలిలో ఏఆర్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న రాజు సహాయం తీసుకున్నాడు. ప్లాన్ లో భాగంగా వరంగల్ భట్టుపల్లిలో ఫిబ్రవరి19న సుమంత్ కారులో వెళ్తుండగా.. అతన్ని అడ్డగించి అతడిపై ఐరన్ రాడ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మహారాష్ట్రలో నిందితులను పట్టుకున్నారు.

# ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్

నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ.3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ.48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని,



ఆరోగ్యశాఖకు రూ.19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్?లో రూ.13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.

# ఇంటర్ పరీక్షలువాచ్ ధరించి వస్తే నో ఎంట్రీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 1

తెలంగాణ రాష్ట్రంలో మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఈ ఏడాది నుంచి పరీక్ష కేంద్రాల్లోకి చేతి గడియారాన్ని నిషేధించారు. విద్యార్థులు వాచ్ ధరించి వస్తే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమని అధికారులు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి.

# ఏపీలో 1,535 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 1

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,535 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ వెల్లడించారు. "ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1 నుంచి ప్రారంభమవుతాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 10,58,892 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. వేసవి దృష్ట్యా ఆయా కేంద్రాలవద్ద అన్నిసౌకర్యాలు కల్పించాలి. పరీక్షల సమయంలో ప్రశ్నపత్రాల లీకేజీ వంటివి కఠిన చర్యలు తీసుకోవాలి"అని అధికారులను ఆదేశించారు.

# మార్చి నెలలో శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాలు



తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ మార్చి 1

మార్చి 7న తిరుక్కచ్చినంబి శాత్తుమొర. 9న తిరుశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం. 10న మతత్రయ ఏకాదశి. 13న తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల సమాప్తి 14న కుమారధారతీర్థ ముక్కోటి 25న సర్వ ఏకాదశి. 26న అన్నమాచార్య వర్ధంతి 28న మాస శివరాత్రి. 29న సర్వ అమావాస్య 30న శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది, శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# ఫోటో విధానాన్ని రద్దు చేయాలి : జక్కం శెట్టి డిమాండ్



నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: ఉపాధి హామీలో రెండు పూటలా ఫోటోలు తీసేయ్ విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం చెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుగొండ మండలం దేవ గ్రామంలోని మంచినీటి చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేస్లిప్ ఇవ్వకుండా ఆన్లైన్ విధానంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సత్వరం విధానం మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీడీపీ శ్రేణులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శుక్రవారం ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన తెలుగుదేశం శాసనసభా పక్షం (టీడీఎల్పీ) సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పార్టీ నిర్మాణ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొన్నారు.

# విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలి



అనంతపురం:నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థులు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.నగర సమీపంలోని ఎల్ ఆర్ జీ పాఠశాలలలో నిర్వహించిన సైన్స్ ఫెర్ కార్యక్రమానికి మేయర్ మహమ్మద్ వసీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు సైన్స్ ఫెర్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.తాను కూడా అనంతపురం ఎల్ ఆర్ జీ ఉన్నత పాఠశాలలో చదువుకున్నానని మేయర్ గా ఎన్నో పాఠశాలలలో పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన తాను చదివిన పాఠశాలలో కార్యక్రమానికి హాజరుకాడవం ఆనందంగా ఉందని,ఈ అవకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎల్ ఆర్ జీ పాఠశాలలో నాటి నుండి నేటి వరకు విద్యతోపాటు విలువలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఇక్కడ చదివిన వారిలో ఎందరో నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారని,వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో రాణించాలని సూచించారు.విద్యార్థులు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని తద్వారా ఎలాంటి ఒత్తిడిని అయినా ఎదుర్కొనే మనోధైర్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్,ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్,కరస్పాండెంట్ బాలస్వామి,హెడ్మాస్టర్ లియా,వినయ్ కుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్ర ప్రసాద్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు కృషి చేయాలి



కర్నూలు క్రైమ్ నివాస్ న్యూస్ ప్రతినిధి నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ సంధర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసుల వివరాలను లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, మర్డర్ , రోడ్డు ప్రమాదాలు , పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎద్దైనా విషయం పై పోలీసు అధికారులను వివరాలను అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్స్ లు, హెల్మెట్ లు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడూ పెండింగ్ కేసుల వివరాలను టెలికాన్ఫరెన్స్ లో అడిగి తెలుసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, కె. శ్రీనివాసాచారి, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డీఎస్పీ ఉష శ్రీ , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# సిద్ధార్థ స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం

ఆలమూరు (కోనసీమ) నివాస్ న్యూస్ ప్రతినిధి మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు స్కూల్ అధినేత కె.ముల్లారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి, ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటం కు పూలమాలవేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ కనుగుని భౌతిక శాస్త్రంలో ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతిని సాధించారని ఆయన కొనియాడారు భారత ఖ్యాతిని నలువైపులా విస్తరించారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకొని విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాల మోడల్స్ ను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆయన అభినందించారు.

# తెలంగాణలో 8 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ?



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 1

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి,అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ తాజా బదిలీల్లో పలు వురు ఉన్నతాధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించడంతో పాటు, కొన్ని కీలక విభాగాలకు అదనపు బాధ్యతలు కేటాయించారు.

తెలిసిన వివరాల ప్రకారం

1)కె. సురేంద్ర మోహన్ సహకార కమిషనర్‌గా నియమితులయ్యారు. అదనంగా మార్కెటింగ్ డైరెక్టర్ హెూదాను కూడా చేపట్టనున్నారు.

2)ఎల్. శివకుమార్ ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన శివకుమార్ ను సాధారణ పరిపాలన శాఖ లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

3)ఆర్.వి. కర్ణన్ – ప్రస్తుతం ఉన్న బాధ్యతలతో పాటు ఆరోగ్యశ్రీ సీఈవో హెూదా కూడా కలిగిన అధికారి కానున్నారు.

4)కె. హరిత – వాణిజ్య పన్నుల డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

5)యాస్మిన్ బాషా – ప్రస్తుత బాధ్యతలకు తోడు విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ హెూదాను కూడా నిర్వహించనున్నారు.

6)కె. చంద్రశేఖర్ రెడ్డి – తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ ఎండీగా అదనపు బాధ్య తలు అందుకోనున్నారు.

7)సంచిత్ గంగ్వార్ – వనపర్తి అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను నారాయణపేట అదనపు కలెక్టర్ గా బదిలీ చేశారు.

8)బి. శ్రీనివాస్ రెడ్డి టెక్స్‌టైల్స్, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డిని మాతృసంస్థకు తిరిగి బదిలీ చేశారు.

# ఆంధ్రప్రదేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- వ్యవసాయ రంగానికి పెద్ద పీట.
- గ్రామీణాభి అధిక ప్రాధాన్యత.
- తొలిసారిగా తెలుగు భాష పరిరక్షణకు బడ్జెట్ లో కేటాయింపులు.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 – 26 బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం అన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ తో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని ఆమె ప్రశంశించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్లు కేటాయించడం పై ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అభినందించారు. విద్య, వైద్యం మరియ పారిశ్రామిక రంగాలకు పెద్ద పీట వేస్తూనే మరో వైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసేన బడ్జెట్ అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెం నాయుడు ను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గ అభినందించారు.

# వైకుంటపురంలో ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా అమరావతి మండల పరిధిలోని వైకుంటపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలో ఘనంగా ఈ సందర్భంగా సైన్స్ టీచర్ ఇందిరా మాట్లాడుతూ కొత్త కొత్త విషయాలను కనిపెట్టాలనే ఆలోచనలు విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని విద్యా రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె కోరారు. సైన్స్ అనేది ఎంతో

విజ్ఞానాన్ని నేర్పిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టైలర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

## టైలర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంభాకం చిన్ని రాజు డిమాండ్.



వరదయ్యపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండల కేంద్రంలో అంతర్జాతీయ టైలర్స్ డే ను నిర్వహించారు ఆ సందర్భంగా వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వరదయ్యపాలెం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని రాజ్ మాట్లాడుతూ టైలర్ వృత్తిని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి టైలర్స్ కు సహాయ సహకారాలు అందించాలని చిన్ని రాజ డిమాండ్ చేశారు. ప్రపంచ మానవాళికి నాగరికతకు మనుషులు బట్టలు వేసుకోవడం అనేది ఒక భాగమని పెళ్లిళ్లకు పండుగలకు పుట్టినరోజులకు శుభకార్యాలకు దుస్తులను తయారు చేసే టైలర్స్ కి కనీస అవసరాలు కూడా తీరకుండా తమ పిల్లలకు సరైన చదువులు లేక వారి కుటుంబ సభ్యులకు సరైన వైద్య సదుపాయాలు లేక సమాజంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మారుతున్న ప్రపంచంలో పెద్ద పెద్ద మాల్స్ రెడీమేడ్స్ రావడంతో చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న టైలర్స్ కు రోజురోజుకు వృత్తి సంక్షోభంలోకి కూరుకుపోతుందని దీన్ని ప్రభుత్వం గుర్తించి టైలర్స్ ని ఆదుకోవాలని ఆయన కోరారు ఇవాళ ప్రభుత్వం ప్రకటిస్తున్నటువంటి సబ్సిడీ రుణాలను కులంతో సంబంధం లేకుండా వృత్తిపరంగా కేటాయించాలని టైలర్స్ కు నివాస స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని ఈ సందర్భంగా టైలర్స్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెంటైలర్స్ వెల్ఫేర్అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# నారాయణ ఒలంపియాడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు..




కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి – స్థానిక కందుకూరులోని కోవూరు రోడ్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి వారి సృజనాత్మకతతో అనేక ఎక్స్పరిమెంట్స్ తో చూపరులను ఆశ్చర్య చెకితులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన సి.వి.రామన్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి వారు ఈ దేశానికి అందించిన సేవను గురించి విద్యార్థులకు తెలియజేయడం వల్ల విద్యార్థుల్లో దేశభక్తి భావాలు ఏర్పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ సుభాని మాట్లాడుతూ ఈరోజు సైన్స్ డే జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయ వచ్చునని రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి , హై స్కూల్ కోఆర్డినేటర్ శ్రీహరి , ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ స్వాతి , సాఫ్ట్ స్కిల్ కోఆర్డినేటర్ సాదిక్ , డీన్ రాము , వైస్ ప్రిన్సిపల్ ఆషా క్రాంతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో




కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి –కందుకూరు పట్టణములోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు లో "నేషనల్ సైన్స్ డే"ను శుక్రవారము పాఠశాల ఆవరణ లో సైన్స్ ఎక్స్ పో ని ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమము శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్ ఆధ్వరంలో డా.జి.ప్రసాద్ బాబు సీనియర్ శాస్త్రవేత్త/ హెడ్, (కృషి విజ్ఞాన కేంద్రం – కందుకూరు, భారత వ్యవసాయ పరిశోధన మండలి – కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ) ముఖ్య అతిధి విచ్చేసి వివిధ విజ్ఞానిక నమూనాలను వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులు నోబెల్ బహుమతి గ్రహీత, భారత రత్న సి.వి రామన్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని నూతన అవిష్కరణలు ఎన్నో కనుగొని భారత దేశ కీర్తికి ప్రపంచానికి చాటాలని అన్నారు. ఉత్తమ సైన్సు నమూనాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఐ వై అనిల్ కుమార్, కో–ఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య, సైన్సు టీచర్లు, ఎ.ఓ సురేష్ నాయుడు విద్యార్థిని – విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని – ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి – కందుకూరు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి), భౌతిక శాస్త్ర విభాగం మరియు జీవశాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సైన్స్ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఎంతగానో ఉపకరిస్తుందని, తద్వారా మానవజాతి ఎంతో పురోగతి సాధించిందని అభిప్రాయపడ్డారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి.శ్రీహరి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం విశిష్టతను, రామన్ ఫలితాన్ని తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేయడం కోసం, నూతన సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచంలోనే భారతదేశం ముందువరుసులో ఉండడం కోసం, భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుగుతున్నది ఆయన తెలియజేశారు. సైన్స్ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర, భౌతిక శాస్త్ర అధ్యాపకులు కృష్ణ శర్మ తెలియజేశారు. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగం వారు ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, సైన్స్ లేబరేటరీలలో పొందుపరిచిన సైన్స్ పరికరాలను, సాంకేతిక వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.కమల బాబు, డాక్టర్ పద్మావతి, ఏ.హనుమంతరావు, డాక్టర్ తిరుపతి స్వామి, డాక్టర్ అనూష, ఎం.జ్యోతి, కే.శ్రీనివాసులు, జీ.బ్రహ్మయ్య మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతి స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు




కందుకూరు నివాస్ న్యూస్ ప్రతినిధి – కందుకూరు పట్టణంలోని గుర్రం వారి వీధి లోని శ్రీ సంస్కృతి పాఠశాలలో శుక్రవారంజాతీయసైన్స్దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తరువాత 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు సైన్స్ డే లో అన్ని సబ్జెక్టుల నుండి వివిధ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు మహబూబ్ ఖాన్,హరి, అబ్దుల్ షుకూర్ శ్రీనివాసులు ,శ్రావణి విద్యార్థులు పాల్గొని రామన్ ప్రభావం యొక్క సూత్రాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు క్విజ్ లు, చర్చలు నిర్వహించి విద్యార్థులు ఆచరణాత్మక ప్రయోగాలలో పాల్గొనేవిధంగాచేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత గడ్డపైనే చదువుకుని తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్ లో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన మేధావి సి.వి రామన్ గారని విద్యార్థులు కూడాశాస్త్రీయ దృక్పథాన్ని అభిరుచిని పెంపొందించుకొని మీలో నుండి కూడా మరొక సి.వి రామన్ తయారు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ డి శివ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి మరియు ఉపాధ్యాయులు పాల్గొని వివిధ శాస్త్రవేత్తలు గురించి తెలియజేశారు.

# ఒకే ఏడాది ఇన్ని ఎలా సాధ్యం అమ్మడు..!



మెయిన్ లీడ్ హీరోయిన్గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల క్రితం వచ్చిన 'భలే మంచి రోజు' సినిమాలో హీరోయిన్గా నటించిన ముద్దుగుమ్మ వామికా గబ్బీ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా గుర్తుండి ఉండదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తుంది. కెరీర్ ఆరంభంలో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా గబ్బీ ప్రస్తుతం బాలీవుడ్లో టాప్ స్టార్ హీరోయిన్గా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్గా వామికా గబ్బీ ఇటీవలే బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్గా నటించినప్పటికీ మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మెయిన్ లీడ్ హీరోయిన్గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. అందుకే ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. గత ఏడాది ఈమె నటించిన సినిమాలు బేబీ జాన్ తప్ప మరేది విడుదల కాలేదు. అందుకే ఈమధ్య కాలంలో వచ్చిన ప్రతి ఆఫర్కి ఓకే చెప్పింది. దాంతో ఈమె చేతిలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది సినిమాలు ఉన్నాయి. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. %ూశ్రీంశీ =ఝుఎ% – 4.5 లక్షల గౌను 82 వేలకే అంటే ఎగబడితే ఇలా! తెలుగులో భలే మంచి రోజు సినిమా తర్వాత ఇప్పటి వరకు నటించలేదు. ప్రస్తుతం అడవి శేష్తో కలిసి గూఢచారి 2 సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి కానుంది. సమ్మర్ చివరి వరకు లేదా ఆగస్టులో సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. వామికా గబ్బీ తెలుగు సినిమాతో పాటు తమిళ్, పంజాబీ, హిందీ సినిమాల్లోనూ నటిస్తోంది. ఒకే సారి ఇన్ని భాషల్లో నటిస్తున్న హీరోయిన్ ఈమె అంటూ నెటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సగం సక్సెస్ అయినా పదేళ్ల పాటు ఈ అమ్మడి సినీ జర్నీ జెట్ స్పీడ్తో సాగుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం

# ప్రభాస్ ఫౌజీలో హాలీవుడ్ యాక్టర్



రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఫౌజీ. ఈ సినిమా అనౌన్స్మెంట్ నుంచే అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఫౌజీలో రజాకార్ల నేపథ్యంలో సాగే ఓ భారీ ఎపిసోడ్ ఉంటుందట. ఈ సీక్వెన్స్ సినిమాలోనే హైలైట్ గా నిలవనుందని అంటున్నారు. ఈ విషయం బయటికొచ్చిన దగ్గర నుంచి అందరికీ ఫౌజీపై ఇంట్రెస్ట్ పెరుగుతుంది. ఫౌజీలో రజాకార్ల ఎపిసోడ్ లో ఎమోషన్స్ కు, యాక్షన్ కు పెద్ద పీట వేయబోతున్నారని దానికి సంబంధించిన సీన్స్ ను మార్చిలో షూట్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ ఎపిసోడ్ లో ఓ కీలక పాత్ర ఉందట. ఆ కీలక పాత్ర కోసం ఓ హాలీవుడ్ యాక్టర్ ను రంగంలోకి దింపుతున్నాడట డైరెక్టర్ హను. సదరు నటుడు ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలుగా మేకోవర్ అవుతున్నాడని తెలుస్తోంది. అయితే ఆ హాలీవుడ్ యాక్టర్ ఎవరనేది చిత్ర బృందం త్వరలోనే అనౌన్స్చేయనుందట. మొత్తానికి ఫౌజీ కోసం హను ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఫౌజీలో పవర్ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఉందని, మునుపెన్నడూ చూడని యాంగిల్ లో ప్రభాస్ ఈ ఫ్లాష్ బ్యాక్ లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మరో హీరోయిన్ కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. మరి అందులో నిజమెంతన్నది తెలియదు. ఏదేమైనా ఫౌజీ సినిమా ఏదొక అప్డేట్ తో నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.



అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. తనకంటూ స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్థానం మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన టాలెంటెడ్ హీరో.. స్నేహగీతం చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ సినిమాతో సోలో కథానాయకుడిగా తన కెరీర్ స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "నేను ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు అవుతుంది.. బ్యూటిఫుల్ జర్నీ నేను ఎంబీఏ చదువుకున్నా.. నాకు కేస్ స్టడీస్ అంటే ఇష్టం.. ఒక కంపెనీ ఎలా ఉండేది.. ఎలా పడిపోయింది.. ఎలా లేచింది.. ముందుకు ఎలా వెళ్లగలదు.. ఏం చేయొచ్చు.. అనే అంశాలను నేను చదువుతా.. నా కెరీర్ అంతా యూనిక్" అని సందీప్ కిషన్ చెప్పుకొచ్చారు. "నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.. ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా.. నేను చాలా మారాను.. ఇప్పుడు ఈరోజు ఒక గ్రేట్ డే.. బాధ్యత గల వ్యక్తిగా మారాను.. కొన్నేళ్ల క్రితం వ్యక్తికి ఇప్పుడికి చాలా డిఫరెన్స్ ఉంది.. 2010 ప్రస్థానం నుంచి 2014 వరకు బాగా సాగింది.. ఆ తర్వాత కాస్త బ్యాడ్ డేస్ వచ్చాయి" అని తెలిపారు. "కెరీర్ లో ఇంకొంచెం బాగా చేస్తే బాగుంటుందని అనిపిస్తుంటుంది. అది కెరీర్ లో ఆ మాత్రం ఉండాలి.. చాలా మంది పోరాడుతున్నామని చెప్తారు. కానీ నేను అలా కాదు.. 15 ఏళ్ల నేను ఎప్పుడూ టాప్ డైరెక్టర్తో పని చేయలేదు, బ్లాక్ బస్టర్ ట్రెండ్ ను అనుసరించలేదు. టాప్ బ్యానర్ తో ఎప్పుడూ అనుబంధం కలిగి లేను " అని చెప్పారు. "అనిల్ గారు రెస్పెక్ట్ ఇచ్చారు.. స్పేస్ కన్నా గౌరవం ఇస్తున్నారు.. అది నాకు ఇష్టం.. అందుకే మళ్లీ ఆయనతో పని చేస్తున్నాను అని చెప్పారు. ఆ తర్వాత సినిమా ప్రమోషన్స్ కోసం మాట్లాడారు సందీప్. సినిమా ఫంక్షన్స్ కు సెలెబ్రెటీలు తీసుకురావడం కష్టమని హోస్ట్ అనగా.. అది ప్రతి రోజు కష్టమని తెలిపారు

# నివాస్ న్యూస్ సినిమా



మీనాక్షీ హాట్ ఇన్ బ్లూ